విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 17 నవంబరు, 2024. 4 పేజీలు

టిడిపి ఎంపీలు, కేంద్ర మంత్రితో
ఢిల్లీలో భేటీ అయిన సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి ఎంపీలతో భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటన భాగంగా ఢిల్లీలోని సీఎం రెసిడెన్సిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో జరిగిన భేటీలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, ఎంపీలతో భేటీ అయిన సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై వారితో చర్చించారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరు, పార్టీ బలోపేతంపై మాట్లాడారు.

గ్రామ అభివృద్ధికి శిక్షణ తరగతులు: జడ్పీ సిఈవో

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు ఎండిఓ కార్యాలయంలో జిల్లా పరిషత్ సీఈవో జి. మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం గ్రామాల అభివృద్ధికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జి.మోహన్ రావు మీడియాతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందెందుకే ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల అభివృద్ధికి నిధులు ఏ విధంగా సమకూర్చుకోవాలి అని ప్రణాళికలు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సర్పంచులు ,పంచాయితీ మండల స్థాయి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాబోయే సంవత్సరానికిఎంత నిధులు వచ్చాయి, ఎంత నిధులు ఖర్చు పెట్టాం అనేది ప్రజలకు తెలిసే విధంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం వచ్చే నిధులు ఏ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని చర్చించి ఖర్చు పెట్టే విధంగా ఉండాలని సూచించారు. జిల్లాస్థాయి శిక్షణ తరగతుల అనంతరం 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీడీవో జలజాక్షి, ఈఓపిఆర్డి నారాయణ, మండల వ్యాప్తంగా సర్పంచులు బందెల వేణుగోపాల్ ,శశి కుమార్ రెడ్డి, తూపిలి వెంకటరమణయ్య, సునీల్ కుమార్, చముడు గుంట ఏడుకొండలు, ఉప సర్పంచులు: తులసి రామ్ యాదవ్, అధికారులు, పంచాయతీ సెక్రెటర్లు: గరుడయ్య ,మోహన్ కిషోర్, అంకయ్య, చెంచు ప్రసాద్, హరి ప్రసాద్, బాబిరెడ్డి, చంచమ్మ ,డిజిటల్ అసిస్టెంట్ మాధవి, నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యానికి పత్రికల పాత్ర కీలకం: డిడి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమాజంలో చైతన్యం కలిగించి ప్రజల సమస్యలు పరిశీలించేది పత్రికలు విలేకరులని నెల్లూరు సమాచార శాఖ డిడి సదారావు అన్నారు.జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొండాయపాలెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేయడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరక్టర్ సదారవు మాట్లాడుతూ మీడియా రంగంలో పలుమార్పులు వచ్చాయని పత్రికలతో పాటు ప్రస్తుతం టీవీ ఛానల్స్ కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. మీడియా లేని సమాజాన్ని ఊహించుకోలేమని విద్యార్థులు, యువత మీడియాపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులకు యువతకు క్రీడాకారులకు సినిమాలకు సంబంధించిన అన్ని రకాల సమాచారం తెలియజేసేదే మీడియా అని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులు పత్రికలు చదివితే వారికి విజ్ఞానంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి అన్నారు. సివిల్ సర్వీస్ కి వెళ్లే విద్యార్థులు పత్రికలను సంపూర్ణంగా చదివి విజ్ఞానాన్ని పెంచు కొన్నవారే ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ జయప్రకాష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు టి రమేష్ బాబు, సామ్నా ప్రధాన కార్యదర్శి గడ్డం హనోక్, ప్రధానోపాధ్యాయులు యంభాస్కర్ రావు,ఉపాధ్యాయులు హరీష్, సోమేశ్వర రావు,కిరణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మోకాలిలోతు నీటిలో మునిగిన పాఠశాల

-భయాందోళనలో విద్యార్థులు -పట్టించుకోని అధికార యంత్రాంగం
-తీవ్రస్థాయిలో మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలాంధ్ర:-మనుబోలు: మోకాళ్ళ లోతు వర్షపు నీటిలో కొలనుకుదురు పాఠశాల మునిగితేలుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి. మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామం హరిజనవాడలోని పాఠశాల గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షపు నీటిలో మునిగి తేలుతుంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే మోకాలిలోతు నీటిలో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది పంచాయితీ కార్యదర్శి కువిన్నవించిన స్పందించడం లేదంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. వర్షాలు కురిసిన ఈ పాఠశాలలో వర్షపు నీరు చేరడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది, కేవలం అధికారుల నిర్లక్ష్యం. ముందు జాగ్రత్త చర్యలు లేకపోవడం వల్లనే ఇలా జరుగుతోందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు గానీ నాయకులు గానీ అధికారులు గానీ కంటి చూడలేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. ఇకనైనా మండల యంత్రాంగం స్పందించి పాఠశాలలో చేరిన వర్షపు నీటిని తొలగించాలని హరిజనవాడ వాసులు కోరుతున్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి: వడిత్యా శంకర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకొని గిరిజనులు ఉన్నత స్థితికి ఎదగాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఆకాంక్షించారు.శనివారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ నగరంలోని ఆర్అండ్బి అతిథి గృహంలో ప్రత్యేక పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా యానాది కుటుంబాలు ఉన్నాయని, వారికి ఇప్పటికీ ఆధార్, రేషన్, ఓటర్ ఐడి కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు లేవని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న అనేకమైన సంక్షేమ పథకాలకు మూలాధారమైనటువంటి ఇటువంటి కార్డులు లేకపోవడంతో అర్హతలు ఉండి కూడా వారికి సంక్షేమం అందడం లేదన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ కార్డులు అందించుటకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని 40 శాతం మంది గిరిజనులకు నరేగా జాబ్ కార్డులు లేవని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, విచారణ లో జాప్యం తగదని, ఆయా కేసుల్లో భాదితులకు నష్టపరిహారం సైతం సత్వరమే అందించాలన్నారు. అలాగే ఇటువంటి కేసుల విషయంలో కోర్టులకు హాజరయ్యే బాధితులకు నిబంధనల మేరకు రవాణా ఖర్చులు సైతం చెల్లించాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ వేకెన్సీలను సత్వరమే భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఎస్టి,ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - ఉలవపాడు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఉలవపాడు లోని శాఖా గ్రంథాలయం నందు వివిధ పాఠశాల విద్యార్థు లకు స్వామి వివేకానంద జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథపాలకుడు కోటేశ్వర రావు పర్యవేక్షించి వ్యాసరచన పోటీలు అనంతరం మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల జరిగే ప్రయోజనాలు వివరించారు. ప్రతి ఒక్కరూ సబ్జెక్టు పుస్తకాలతో పాటు సామాజిక విషయాలు కూడా పుస్తక పఠనం ద్వారా నేర్చుకొని సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు:సొసైటీ ఫర్ ది అడ్వాన్స్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్ వారి ఆధ్వర్యంలో సుంకు చంగన్న శెట్టి సైక్లోన్ ఆర్ఫనేజ్ హై స్కూల్,నందు గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత, పుస్తక పఠనం యొక్క ఆవశ్యకత అనే అంశం మీద విడవలూరు.ఆర్అండ్ వి ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్,హిస్టరీ లెక్చరర్, రమణారావు ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు జ్ఞాపకశక్తిని ఎలా పెంపొందించు కోవాలి రెగ్యులర్ స్టడీస్‌లో వాటిని ఎలా అప్లై చేయాలి అనేటువంటి పలు రకాల టెక్నిక్స్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలపడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు క్విజ్ వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడంతో పాటు, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలిస్ నెల్లూరు చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఈ. కిరణ్ కుమార్, సెక్రటరీ డాక్టర్ విజయ మహేష్, శాలీస్ నెల్లూరు చాప్టర్ అడ్వైజర్స్ పలువురు పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను, గ్రంథ పాలకులుగా తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంతో సహకారం అందించిన పాఠశాల ప్రధానో పాధ్యా యుడు కె అరవింద్ కి ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు కమిటీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

దెబ్బతిన్న రోడ్లకు త్వరలో మరమ్మతులు చేపడతాం:రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర –మనుబోలు: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను త్వరలో మరామతులు చేపడతామని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో ఇటీవల వర్షాలకు కల్వర్టు కూలిన విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో శనివారం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కల్వర్టును పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కల్వర్టు దెబ్బతిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించి తాత్కాలికంగా మరమ్మతులకు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేశారని, దీంతో కల్వర్టు పనులు రెండు రోజుల్లో పూర్తి యధావిధిగా రాకపోకలు సాగుతాయి అని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లో గత ప్రభుత్వం వైఫల్యం వల్ల రోడ్లన్నీ దెబ్బతిన్నాయని ప్రస్తుతం మరమ్మతుల కొరకు అన్ని రోడ్లు బాగు చేయడం జరుగుతుందని, అలాగే రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో రోడ్లు వేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం ఆయన గ్రామంలో నూతనంగా నిర్మించిన గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మండల అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, అమీర్ భాష, రామ్మోహన్ రెడ్డి, కోదండ రామిరెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జిలేబిల పంపిణీ

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖాధికారులు నరసింహారావు, జయమ్మలు విద్యార్థులకు గారెలు, జిలేబీలు పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా విశ్రాంతస్టేట్ బ్యాంక్ మేనేజర్ వెంకయ్య ఆర్థిక సహాయంతో కార్యక్రమాన్ని నిర్వహించామని, గత 18సంవత్సరాలుగా దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు, అల్పాహారం అందిస్తున్నామని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మద్దులూరి ప్రసాదరావు తెలిపాడు. పై కార్యక్రమంలో అల్లూరు మండల విద్యాశాఖ అధికారులు సుమతి, రవీంద్రనాథ్ లోక్ అదాలత్ సభ్యుడు మాలకొండరెడ్డి, సహోపాధ్యాయిని విజిత, విద్యాకమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో డోర్లు ట్యాప్‌లు ధ్వంసం

విశాలాంధ్ర ముత్తుకూరు: సర్వేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కదరాద్రి మద్యం బాబులు పాఠశాల తరగతి గదల తలుపులను, బోర్లు సైతం పగల గొట్టారని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శనివారం సర్వేపల్లి నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి కురువాడ సత్యనారాయణ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు పర్యటించారు. స్కూల్లో జరిగిన పరిస్థితులను పరిశీలించిన ఆయన అనంతరం మాట్లాడుతూ సర్వేపల్లి గ్రామంలో ఒకానొకప్పుడు చదువుకోవాలంటే ఏడు కిలోమీటర్ల పోయి చదువుకునేటువంటి పరిస్థితి ఎంతోమంది మేధావులని తయారు చేసినటువంటి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూలు సర్వేపల్లి అంటే సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పూర్వీకులు నివాసం ఉన్నటువంటి గ్రామం అని తెలిపారు. దొంగలు ఇళ్లలో పడతారు ఆఫీసుల్లో పడతారు ఇల్లు లేని తాళం వేసిన ఇళ్లను పగలగొట్టిన పరిస్థితి మనం చూసామన్నారు. సిఐ వచ్చారు చూసి వెళ్లారు. అదేవిధంగా ఇటువంటి చర్యలకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామ్ అని అని తెలియజేశారు. పక్క గ్రామస్తులు ఎవరు కూడా వచ్చి ఇటువంటి చర్యలకు పాల్పడడానికి ధైర్యం చేయరని, కానీ స్థానికంగా ఎవరు చేశారనేటువంటి విషయాం త్వరలోనే తెలుస్తుంది అటువంటి వారిని వదిలే ప్రసక్తే లేదు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మందుల షాపుల తనిఖీలు

విశాలాంధ్ర–కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ పరిధిలోని అన్ని ప్రైవేటు విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపులను మండల వ్యవసాయా ధికారి వి రాము ఆధ్వర్యంలో కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎ డి ఎ) డాక్టర్ సి హెచ్ నాగరాజు తనిఖీ చేసి పరిశీలించారు ఎరువులు ఎంఆర్‌పి ధరకు మాత్రమే విక్రయించాలని,రైతుకు రశీదు ఇవ్వాలని, నోటీసు బోర్డు లో అమ్మకపు ధరలు, ఎరువుల నిల్వ చూపించాలన్నారు. ఎరువుల బస్తాలను నికర తూకం సరిగా వుందో లేదో అని పరిశీలించారు

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత'లను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	1. శ్రీమతి చిన్నపట్ల వెంకటరత్న కుమారి తండ్రి తలతం అయ్యప్ప, ...రుణగ్రహీత, నివాసం: ఆర్/ఓ:12185, మల్లమ్మ గుడి వీధి, వెంకటగిరి టౌన్(వి), నెల్లూరు, జిల్లా, ఎ.పి. పిన్‌కోడ్- 524132. 2. శ్రీమతి రావూర్ స్వప్న భర్త రావూర్ శివ కృష్ణ, ...సహ-రుణగ్రహీత. నివాసం: ఆర్/ఓ, హెచ్.ఎన్.ఓ: 11-59/3, కోపు వీధి, యోగిమల్లవరం, చిత్తూరు జిల్లా, ఎ.పి., పిన్ కోడ్: 517503. లోన్ అక్కౌంట్ సం. : AP/NLR/VERN/A0000000128.	31/07/2024 & రూ.21,38,193/- (ఇరవై ఒక్క లక్షల ముప్పైఎనిమిది వేల నూట తొంభైమూడు రూపాయలు మాత్రమే)	15.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : శ్రీ. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రేషన్, వెంకటగిరి మునిసిపాలిటీ, చెవిరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ, పట్టా నం:151, సర్వే నెం:36/1, మల్లమ్మ దేవాలయం వీధి, డి.నం:12/276 సమీపంలో, (ఆర్.సి.సి భవనం ప్లాట్ నెం: 42, ఖాళీ స్థలం సరిహద్దులు- తూర్పు: రోడ్డు పడమర: ప్లాట్ నెం: 59, ఉత్తరం: ప్లాట్ నెం: 43, దక్షిణం: ప్లాట్ నెం:41, తూర్పు &పడమర 45 అడుగులు, ఉత్తరం & దక్షిణం 24 అడుగుల కొలతలతో ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ హక్కులతో 1080 చ.అడుగులు లేదా 120 చదరపు గజాల ఖాళీస్థలం.		
2	1. శ్రీమతి కుమ్మరగుంట పుష్ప భర్త కంటిపల్లి పురుషోత్తం ...రుణగ్రహీత, 2. శ్రీ కంటిపల్లి పురుషోత్తం తండ్రి కె.పెంచలయ్య ...సహ-రుణగ్రహీత. నివాసం: ఆర్/ఓ, పెట్లూరు (వి), వెంకటగిరి (ఎం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524407 లోన్ అక్కౌంట్ సం. : AP/NLR/NLOR/A0000000379.	27/07/2024 & రూ.6,69,843/- (ఆరు లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై మూడు రూపాయలు మాత్రమే	15.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, వెంకటగిరి మండలం, పెట్లూరు రెవెన్యూ, సర్వే నెం: 46, డి.నం:2-147, అసెస్‌మెంట్ నం:258, ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు, ఎ.సి.సి షీట్స్ హౌస్, భూమి సరిహద్దులు: తూర్పు: రోడ్డు పశ్చిమం: కంతిపల్లి శ్రీనివాసులు ఇల్లు ఉత్తరం: కంతిపల్లి పెంచలయ్య భూమి దక్షిణం: రహదారి ఈ సరిహద్దులలో తూర్పు-పశ్చిమం:62.8 చ.అ., ఉత్తరం-దక్షిణం:27 అడుగులు. 1694.25 చ.అ.లు, లేదా 23.53 అంకణాలు లేదా 188.25 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని అనుభవ హక్కులతో 480 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు, 81 చ॥ అ॥ల ఎ.సి.సి. షీట్ల ఇల్లు. ఇందులోని స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, విండోస్ సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 590 మొదలైనవి.		
3	1. శ్రీమతి పల్లపోతు ప్రసన్నలక్ష్మి భర్త శ్రీ పల్లపోతు మదన్‌మోహన్ చౌదరి ...రుణగ్రహీత, 2. శ్రీ పల్లపోతు మదన్‌మోహన్ చౌదరి, తండ్రి మాలకొండయ్య ...సహ-రుణగ్రహీత. ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం.: 24-2-794, మొదటి వీధి, సరస్వతినగర్, దర్గామిట్ట, నెల్లూరు, పిన్‌కోడ్: 524003. లోన్ అక్కౌంట్ నం. : AP/NLR/VERN/A000000003	31/07/2024 & రూ.12,43,722/- (పన్నెండు లక్షల నలభైమూడు వేల ఏడు వందల ఇరవైరెండు రూపాయలు మాత్రమే)	16.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు బిట్-1, రవీంద్ర నగర్ ఏరియా, పట్టా నెం: 611, సర్వేనెం: 599/2, ఎసి 2.22 సెంట్ల విస్తీర్ణం నుండి ఇతర భూ యజమానులతో పాటు లేఅవుట్ ప్లాన్ ప్లాట్లుగా విభజించిన ఎసి.0.07 సెంట్లు భూమి. ఇందులో ఎ-బ్లాక్, ప్లాట్ నెం: 02, మున్సిపల్ వార్డ్ నం:24, డి.నం:1278, ఆర్‌సిసి పైకప్పు ఇల్లు, స్థలం, మొదలైనవి కలిగి ఉంటుంది. సరిహద్దులు:- తూర్పు: హాజిరా బేగం స్థలం, పశ్చిమం: 25 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: బి-బ్లాక్ ప్లాట్ నెం:02 ఈ సరిహద్దులలో 15 అంకణాల 63 చదరపు అడుగుల విస్తీర్ణం లేదా 106.154 చదరపు మీటర్ల స్థలం. ఇందులో అసెస్‌మెంట్ నెం:1031034259తో 682 చదరపు అడుగులు లేదా 63.359 చ.మీ.ల విస్తీర్ణపు ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు. ఇందులో అన్ని అనుభవ హక్కులతో తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, ర్యాక్‌లు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, హెచ్ఎస్‌సి నం: 3311304006300, లాట్రిన్ బాత్‌రూమ్, మున్సిపల్ ట్యాప్ వగైరా.		
4	1. శ్రీ పాముల శివకుమార్, తండ్రి పి. దేవదాసు....రుణగ్రహీత, 2. శ్రీమతి పాముల కోటేశ్వరమ్మ, భర్త పాముల శివకుమార్ ... 1వ సహ-రుణగ్రహీత. ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం.: 28/7-40/7, సదావారిపాలెం, నవలాకుల గార్డెను, 3వ మైలు, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524002. లోన్ అక్కౌంట్ నం. : AP-NLR-NLOR-A000000280.	08/07/2024 & రూ.24,86,339/- (ఇరవై నాలుగు లక్షల ఎనభైఆరు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)	13.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, నెల్లూరు బిట్-2 ఏరియా, పట్టా నెం: 2075, సర్వేనెం: 362 ఎ.సి. 17.14 సెంట్లు, సర్వే నెం: 363 ఎ.సి. 12.40 సెంట్లు. ఇందులో ఎ.సి. 0.54 1/2 సెంట్ల భూమిని లే అవుట్ ప్లాన్ ప్లాట్‌లుగా విభజించారు. వార్డ్ నెం: 28, డోర్ నెం:1100 దగ్గర, అందులో ప్లాట్ నెం:2 26 అంకణాల 8 చ.అడుగులు లేదా 208.88 చ.గజాల స్థలం కలిగిన ఆర్.సి.సి డాబా, బేరింగ్ డోర్ నెం:28-7-40/7, అసెస్‌మెంట్ నం: 1031129214, (సదావారిపాలెం) సరిహద్దులు: తూర్పు : కొంత వరకు సదామణి భూమి, కొంత వరకు సదారాజమ్మ భూమి, ఈ దిశలో పరిమాణం 31'-00" పడమర : 30 అడుగుల వెడల్పు లే అవుట్ రోడ్డు, ఈ దిశలో 25' -03" ఉత్తరం : కొంత విస్తీర్ణం ప్లాట్ నెం:1లోని స్థలం, కొంతమేర లేఅవుట్ స్థలం విస్తీర్ణం, ఈ దిశలో 67'-09" దక్షిణం : ప్లాట్ నెం:3లోని స్థలం- ఈ దిశలో 66'- 00" ఈ సరిహద్దులలో అన్ని అనుభవ హక్కులతో 26 అంకణాల 8 చదరపు అడుగులు లేదా 208.88 చదరపు గజాల స్థలం ఆర్‌సిసి డాబా ఇల్లు		
5	1. శ్రీ ఉప్పల ప్రసాద్, తండ్రి యు.శీనయ్య....రుణగ్రహీత, 2. శ్రీమతి ఉప్పల లీలావతి, భర్త ఉప్పల ప్రసాద్ ... 1వ సహ-రుణగ్రహీత. 3. శ్రీమతి ఉప్పల కాంతమ్మ, భర్త యు. శీనయ్య ...2వ సహ-రుణగ్రహీత ఇద్దరి నివాసం: ఆర్/ఓ నరుకూరు సెంటర్, గుడిపల్లిపాడు, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524314. 4. శ్రీమతి వెలిచర్ల ప్రసన్న భర్త. వి. ఆదిశేషయ్య, ... 4వ సహ- రుణగ్రహీత. నివాసం: ఆర్/ఓ. ఇందిరా కాలనీ, తోటపల్లి, నరుకూరు, టి.పి గూడూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524002. లోన్ అక్కౌంట్ నం. : AP-NLR-NLOR-A000000483.	08/07/2024 & రూ.7,95,694/- (ఏడు లక్షల తొంభై ఐదు వేల ఆరువందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)	13.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్టర్ ఆఫీస్, నెల్లూరు రూరల్ మండలం, గుడిపల్లిపాడు పంచాయత్ బోర్డు ఏరియా, గుడిపల్లిపాడు గ్రామం, నరుకూరుసెంటర్, సర్వే నెం: 520, 354 అంకణాలు లేదా 280 చదరపు గజాల స్థలం మరియు వార్డ్ నెం:2, డి.నం: 49, ఆర్‌సిసి భవనం. సరిహద్దులు: తూర్పు: నారాయణ రెడ్డి పేట్ రోడ్ పశ్చిమం: కొండయ్య ఇంటికి దారి ఉత్తరం: ఉమ్మడి డొంక దక్షిణం: పేటచెంచయ్య స్థలం. ఈ సరిహద్దుల్లో 35 అంకణాలు లేదా 280 చదరపు గజాలు స్థలం. ఇందులో అన్ని అనుభవ హక్కులతో 1440 చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని తలుపులు, ధర్వాజాలు, కిటికీలు మరియు ఎస్.హెచ్.నం: 3531152000789తో ఉన్న ఆర్‌సిసి భవనం.		
6	1. శ్రీ వలికల కృష్ణయ్య, తండ్రి లేటు వి.సుబ్బయ్య....రుణగ్రహీత, 2. శ్రీమతి వలికల గీతమ్మ భర్త వలికల కృష్ణయ్య...సహ-రుణగ్రహీత. ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం: 2-90/3, తూర్పు వీధి, బంగారుపేట (వి), వెంకటగిరి (ఎం) నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524404. లోన్ అక్కౌంట్ నం. : AP/NLR/VERN/A000000148	23/08/2024 & రూ.7,02,264/- (ఏడు లక్షల రెండు వేల రెండువందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)	15.11.2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి మండలం, బంగారుపేట గ్రామ పంచాయితీ, తూర్పు వీధి దక్షిణ భాగంలో దేశవాళి పెంకుల ఇల్లు, పెరడు, స్థలం మొదలైనవి, సర్వే నం. 100, డోర్ నం. 2-149/150, ప్రస్తుతం వెంకటేశ్వర స్వామి దేవాలయం వీధి, బంగారుపేట. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మరియు చెంజి వెంకటేశ్వర్లు ఇంటి మధ్య ఉమ్మడి గోడ పశ్చిమం: ఈ ఇల్లు మరియు బనిసెట్టి వెంకటేశ్వర్లు ఇంటి మధ్య ఉమ్మడి గోడ, ఉత్తరం: చావడి వీధి, దక్షిణం: గోమనేత్ర. ఈ సరిహద్దుల పరిధిలో 169 చదరపు గజాలు లేదా 142.12 చదరపు మీటర్ల స్థలం. దానిలో అన్ని అనుభవ హక్కులతో 502 చదరపు అడుగుల విస్తీర్ణంలోదేశవాళి పెంకుల ఇల్లు.		

ప్రదేశము : నెల్లూరు, తేదీ : 17.11.2024

సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీ భగవాన్ వెంకటస్వామికి పంచామృతాలతో అభిషేకం

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి దేవస్థానం వద్ద శనివారం పంచామృతాలతో అభిషేకం స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగినది. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా కీర్తిశేషులు కన్న కృష్ణయ్య రమణమ్మ జ్ఞాపకార్థం కుమారుడు కన్న వెంకటేశ్వర్లు ఉభయ దాతలు వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజశారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు గ్రంథాలయంలో వారోత్సవాలు భాగంగా మూడో రోజు కార్యక్రమంలో నన్నయ్య తిక్కన్న ఎర్రప్రగడ, తెనాలి రామకృష్ణ గుర్రం జాషువా, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి కవులు రచయితల గూర్చి గ్రంథాలయ ఉద్యమకారుల్లో ఎస్ఆర్ రంగనాధన్, పాతూరి నాగ భూషణం, అయ్యంకి వేంకట రమణ య్య, వంటి ప్రముఖులు గురించి ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు లు కేవిబి ప్రసాద్, ఎన్ యమున విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని జే ధనమ్మ సహాయకుడు కే వెంకటేశ్వర్లు విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

పిడూరుపాలెంలో బాల్య వివాహ అవగాహన సదస్సు

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండలంలోని పిడూరు పాలెం గ్రామంలో బాల్య వివాహ అవగాహన సదస్సు ఐసిడిఎస్ మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు 19 సంవత్సరాలు అయిన తర్వాత పెళ్లి వయసు, మగ పిల్లలకు 21 సంవత్సరం దాటిన తర్వాత పెళ్లి వయసు అని వివరించారు. బాల్య వివాహం చేసుకోవడం వలన ప్రమాదాలు వస్తాయని వివరించారు. మానసిక ఆరోగ్యం శిశు మరణాలు ఆర్థిక పరిస్థితి గురించివివరించారు. బాల్యంలో గర్భం దాల్చుట వలన ప్రమాదాలకు దారితీస్తుంది. సీజనల్ వ్యాధుల గురించి వివరించామన్నారు. బాల్య వివాహం చేసిన మరియు చేసుకున్న వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లేదా రెండు లక్షలు జరిమానా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పూజిత, సూపర్వైజర్ రమణమ్మ, పోలమ్మ, పూర్ణిమ, సునీత, అంగన్వాడి కార్యకర్త సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంజమ్మకు నివాళులర్పించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు కె. వీరారెడ్డి సతీమణి అంజమ్మ కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, జిల్లా కార్యవర్గం సభ్యులు ఆర్. వెంకట్రావు, సయ్యద్ యాసిన్, వి. హనుమారెడ్డి, ఎం. విజయ, ఎస్. రావమ్మ, మండల కార్యదర్శులు గద్దల బాలకోటయ్య, జి.పి. రామారావు, ఆర్. లక్ష్మీ, ఎస్ టి యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ, సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య, సురేష్, బాలకోటయ్య తదితరులు

కూటమి ప్రభుత్వానికి అభినందనలు: రంగయ్య మాదిగ

విశాలాంధ్ర-రాపూరు: ఎస్సీ వర్గీకరణకోసం ఏక సభ్యక మిషన్ వేసిన కూటమి ప్రభుత్వానికి ఎంఆర్ పిఎస్ నేత గోవిందరంగయ్య అభినందనలు తెలియజశారు. శనివారం రాపూరులో విలేకరుల సమావేశంలో గోవిందం రంగయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ కోసం ఏక సభ్య కమిషన్ నియమిస్తున్నట్లు ప్రకటించడం ఈ కమిషన్‌కు విశ్రాంతి ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రను నియమిస్తున్నట్లు వెల్లడించడాన్ని ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తుందని, ఇచ్చిన మాటకు కట్టు బడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని మరోసారి రుజువైందని అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనుకోవ డం శుభ పరిణామం అని ఎస్సీ వర్గీకరణ వలన ఎస్సీల అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని ఎవరికీ అన్యాయం జరగదని ముందు చూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోనడిపిస్తున్న చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, ఎస్బీఐ ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. CIN U65922TN2015PLC10093,

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన(అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ , 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)**కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. రూ.3,70,289 ల బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") **"ఎచ్చట ఉన్నది ఉన్నట్లు & ఏముంటే అది ప్రాతిపదిక"**పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

<table>
<tr><th>వ. సం.</th><th>రుణగ్రహీత(లు)/
సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)</th><th>డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి</th><th>మొత్తం బకాయి</th><th>స్వాధీనత తేదీ</th><th>రిజర్వు ధర</th><th>ఆస్తి తనిఖీ చేసే తేదీ</th></tr>
<tr><td rowspan="2">1.</td><td rowspan="2">1. శ్రీమతి దువ్వూరు సులోచనమ్మ భర్త సోమశేఖర్ రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీ దువ్వూరు సోమశేఖర్ రెడ్డి (సహ-రుణగ్రహీత),ఆర్/ఓ. ఎస్.నం.2. అసెస్‌మెంట్ నం.14, ఉత్సూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, దొరవారి సత్రం రెవిన్యూ మండలం, తిరుపతి జిల్లా, ఏపి-524121. రుణఖాతా సంఖ్య: AP/NLR/TPTI/A000000030</td><td rowspan="2">16/02/2024
రూ.8,34,583</td><td rowspan="2">14/10/2024 నాటికి మొత్తం బకాయి
రూ.10,17,136</td><td>09-05-2024</td><td>రూ.
13,18,320</td><td>10-12- 2024 ఉ.11.00 నుంచి 14.00 గం.
ఇఎండి చివరి తేదీ: 19-12-2024 సా.5 గం.వరకు</td></tr>
<tr><td>బిడ్ పెంపుదల మొత్తం: 10,000/-</td><td>ఇఎండి:
రూ.1,31,832</td><td>ఇ-వేలం తేదీ/సమయం: 20-12-2024
ఉ.11.00 నుంచి 13.00 గం.</td></tr>
<tr><td colspan="7">స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా - సూళ్లూరుపేట సబ్ - రిజిస్ట్రేషన్ - దొరవారిసత్రం రెవెన్యూ మండలం - ఉచ్చూరు గ్రామ పంచాయితీ మరియు గ్రామం -ఎస్. నం.2 నందు ఎసి 3.34 సెంట్లు నుంచి 240.22 చదరపు గజాలు లేదా లేదా 200.826 చ. మీటర్లు లేదా 2162 చదరపు అడుగుల ఖాళీ స్థలం మరియు ఇందులోఅన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో కూడిన 782 చ॥అ॥ల ఆర్‌సిసి భవనం మరియు 54 చ॥అ॥ల ఆర్‌సిసి పైకప్పు బాత్‌రూమ్. అసెస్‌మెంట్ నంబర్ 14. సరిహద్దులు:- తూర్పు: దువ్వూరు సోమశేఖర్ రెడ్డి ఇల్లు & స్థలం, పశ్చిమం: పేట రామన్ రెడ్డి ఇల్లు & స్థలం, ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: దువ్వూరు సోమశేఖర్ రెడ్డి ఇల్లు & స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో 240. 22 చదరపు గజాలు లేదా 200.826 చదరపు మీటర్లు లేదా 2162 చదరపుఅ డుగుల ఖాళీ స్థలం. మరియు దానిలో 782 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం మరియు 54 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పు బాత్‌రూమ్. మొత్తం 836 చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో కూడిన స్లాబ్ వేసిన నిర్మాణం మరియు దానికి సంబంధించిన అన్ని అనుభవహక్కులతో.</td></tr>
<tr><td colspan="7">చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ద్వారా చేయాలి. ఎక్కౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎక్కౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎక్కౌంట్ నెం:-- HHFLTDAPNLRTPTIA30 డి) ఐఎఫ్‌ఎస్‌సి కోడ్:-HDFC0004989</td></tr>
<tr><td rowspan="2">2</td><td rowspan="2">1. గుంపర్లపాటి ఆదిశేషయ్య తండ్రి జి.వెంకటసుబ్బయ్య (రుణగ్రహీత), 2. శ్రీ గుంపర్లపాటి సురేష్ , తండ్రి జి. గుంపర్లపాటి ఆదిశేషయ్య (సహ-రుణగ్రహీత),ఆర్/ఓ. హెచ్.నం.: 4-10/11/డి, అక్కమ్మ బావి సెంటర్, కావలి, నెల్లూరు. రుణఖాతా సంఖ్య: -AP/NLR/VERN/A000000044</td><td rowspan="2">11.07.2024
రూ.25,41,734</td><td rowspan="2">22-10-2024 నాటికి మొత్తం బకాయి
రూ.25,88,883</td><td>18-10-2024</td><td>రూ.
25,38,300</td><td>10-12- 2024 ఉ.11.00 నుంచి 14.00 గం.
ఇఎండి చివరి తేదీ: 19-12-2024 సా.5 గం.వరకు</td></tr>
<tr><td>బిడ్ పెంపుదల మొత్తం: 10,000/-</td><td>ఇఎండి:
రూ.2,53,830</td><td>ఇ-వేలం తేదీ/సమయం: 20-12-2024
ఉ.11.00 నుంచి 13.00 గం.</td></tr>
